వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 11 అక్టోబరు 2024

# యన్మన్ గండ్ల గ్రామం నుండి డీఎస్సీ విజయం సాధించిన కొల్లూర్ స్నేహిక, కమ్మరి శ్రావణి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్10 : నవాబుపేట్ మండలం యన్మన్ గండ్ల గ్రామం నుండి డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన యన్మన్ గండ్ల గ్రామ వాస్తవ్యులు బుధవారం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా ఉద్యోగ నియమ పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా డీఎస్సీ ఫలితాల్లో విజయం సాధించిన కొల్లూర్ స్నేహిక, తండ్రి, కొల్లూర్ పోలీస్ వెంకటేష్, కమ్మరి శ్రావణి , తండ్రి, కమ్మరి శేఖర్, ఇద్దరు ఒకే గ్రామానికి చెందిన మహిళలు డీఎస్సీలో విజేతలుగా నిలిచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు వారి తల్లిదండ్రుల ను అభినందించారు.

# శ్రీ రామ్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా బతుకమ్మ సంబరాలు...,



వాయిస్ టుడే/యాదగిరి గుట్ట: శ్రీ రామ్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.. భారీ సంఖ్యలో మహిళలు తరలివచ్చి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు..

# నేడు తంగళ్లపల్లికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్ /కోహెడ)అక్టోబర్ 10:సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో ఇంటిగ్రే టెడ్ పాఠశాల నిర్మాణ శంకుస్థాపనకై రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వస్తున్నందున కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ప్రజలు నేడు శుక్రవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు అందరూ సకాలంలో రాగలరని కోహెడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య ఒక ప్రకటన లో తెలిపారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మైసమ్మ ఆలయాన్ని సందర్శించిన ఎంపీ డీకే అరుణ



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 10 నవాబుపేట: జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన మండల పరిధిలోని మహిమాన్విత పర్వతాపూర్ మైసమ్మ ఆలయాన్ని గురువారం మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ దర్శించుకున్నారు. అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం..అర్చకులు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు.మైసమ్మ దేవత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఎంపీ ఆకాంక్షించానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు పాల్గొన్నారు.

# చియ్యేడు గ్రామంలో క్రికెట్ ప్రారంభం

అనంత పురం అక్టోబర్ 10 వాయిస్ టుడే: అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో దసరా పండగ సందర్భంగా దసరా సంబరాలు నిర్వహించారు ఇందులో భాగంగా క్రికెట్, కబడ్డీ ,వాలీబాల్ క్రీడలు ఉన్నాయి. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం పిల్లలను పెద్దలను ఉత్తేజపరిచేందుకు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపినారు. ఈ క్రీడల్లో పాల్గొనే ఆటగాళ్లు కుల, మత వర్గ బేదం లేకుండ ముఖ్యంగా రాజకీయా పార్టీలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉంటారు. పిల్లలు పెద్దలు అనే బేధం లేకుండా అందరూ ఉత్సాహంగా ఆటల్లో పాల్గొంటారు. దసరా సంబరాల్లో భాగంగా మొదటి రోజు క్రికెట్ ను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ముస్టూర్ లక్ష్మీనారాయణ, మునగమాను ప్రసాద్ తలారి చెన్నయ్య, మరియు మీడియా ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలారి లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాన్యశ్రీ కాన్షిరామ్ 18 వ వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 10: నవాబుపేట్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో మాన్య శ్రీ కాన్సీరామ్ జయంతి వేడుకలు ఘనంగా మండల ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రమేష్, అంబేద్కర్, శ్రీనివాస్,ఆంజనేయులు, పొన్నం కుమార్, కరుణాకర్, కాకర్లపాడు శ్రీనివాస్, కూచుర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగ ప్రపంచ దృష్టి దినోత్సవ వేడుకలు

## పిల్లల కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి




నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10: ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్వీ ప్రసాద్ ముధోల్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్మల్ శాఖ , లయన్స్ క్లబ్ నిర్మల్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలలో దృష్టి సంరక్షణ కాపాడుకునేందుకై అనే అంశం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నేడు స్థానిక నిర్మల్ కేంద్రం అంబేద్కర్ విగ్రహ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిల సమన్వయకర్త డాక్టర్ సురేష్ , నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేత్ర పారామెడికల్ సిబ్బందితో వైద్యులంతా కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పేర్కొంటూ నేటి కాలంలో చిన్న పిల్లలు నుండి యువత వరకు సెల్ఫోన్ వ్యసనానికి లోనై తమ అమూల్యమైన సమయాన్ని టీవీల ముందు కంప్యూటర్ల ముందు సెల్ఫోన్ లతో గడుపుతూ కంటి దృష్టి లోపం (మాయోపియా ) హ్రస్వ దృష్టి లోపం బారినపడుతున్నారని దానివల్ల కంటి చూపును కోల్పోతూ వారిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపారు...దీనికి విరుగుడుగా పెద్దలు వారితో సమయాన్ని గడుపుతూ , పౌష్టికాహారాన్ని అందిస్తూ సెల్ఫోన్ అనర్థాల ను యువతకు తెలియచేసే బాధ్యత అందరి పైన ఉన్నదని తెలియజేశారు. ఎల్వి ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు కంటి పరీక్షలు కార్యక్రమంలో అందరూ భాగస్వాములై అంధత్వ రహిత నిర్మల్ జిల్లాను ర తీర్చిదిద్దాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో నేత్ర సంరక్షణకై నేత్రదానం మహాదానం , చక్కని చూపు మంచి భవిష్యత్తు , దృష్టి మన హక్కు నినాదాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ శృతి వాస , ఎల్.వి.ప్రసాద్ కోఆర్డినేటర్ సాయన్న ,నేత్ర వైద్య సహాయ నిపుణులు ఓం ప్రకాష్ ,లక్ష్మి నారాయణ , నెరేళ్ళ హన్మంత్ , లయన్ చంద్రమోహన్ రెడ్డి , రవికుమార్ రెడ్డి, నవీద్ అహ్మద్ నురాని , జ్యోతి, సురేష్ , ప్రవళిక , లహరి , సిబ్బంది పాల్గొన్నారు



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

## సీఎం రేవంత్ రెడ్డి నీ కలసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 హైదరాబాద్ : ఖానాపూర్ నియోజకవర్గంలోని ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీలు ఘనంగా నిర్వహించే దండారి ఉత్సవాలకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హైదరాబాద్ లో కలిసి సమస్యలను పరిష్కరించాలని నివేదికలు అందించారు. ఈ సందర్భంగా బిఎడ్ కళాశాలలో అధ్యాపకుల నియామకం, దండారి ఉత్సవాలు నిర్వహించే గ్రామాలలో షెడ్లు,నూతన రాయి సెంటర్ భవనాలు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఈజీఎస్ - తదితర బిల్లులను వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.



# లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం రిన్నోవేషన్ ఆఫ్ గిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 : ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వర్ మండలంలోని కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం రిన్యూవేషన్ ఆఫ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ శాసనసభ సభ్యుడు పవర్ రామారావు పటేల్ హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను దృష్టిలో పెట్టుకొని రైతులకు అన్యాయం జరగకుండా ఎప్పటికప్పుడు నీటి సరఫరా జరగాలని అధికారులకు ఆదేశిస్తూ 1.42 లక్షలు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శాసనసభ సభ్యుడు పవర్ రామారావు పటేల్ లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ రాజారెడ్డి భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ రాజేష్ బాబు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ మరియు జేఈ రైతులు బిజెపి నాయకులు మండల నాయకులు పలువురు పాల్గొన్నారు

# స్కూల్ అసిస్టెంట్ జాబ్ కొట్టిన మాజీ సర్పంచ్

## పలువురు నాయకులు ప్రశంసలు



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 10 : నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన నంద అనిల్ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభను కనబరిచి నిర్మల్ జిల్లా స్థాయిలో ఏడవ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉద్యోగిగా ఎంపికయ్యారు దీంతో పలువురు నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. బుధవారం హైదరాబాదులో నియామక పత్రాలను అందుకోవడం జరిగింది కాగా 2013 2018 న సర్పంచిగా పదవీ కాలాన్ని చేపట్టిన అతను అనతి కాలంలోనే స్కూల్ అసిస్టెంట్ జాబ్ కొట్టడంతో పలువురు నాయకులు ప్రశంసలతో ముంచేత్తారు రాజకీయంగా అభివృద్ధితో పాటు యువతకు ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు

# పండుగ నాటికి పరిహారం డబ్బులు



ఖమ్మం వ్యవసాయం: ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం(ఇన్పుట్ సబ్సిడీ) మంజూరు చేసింది. ఎకరానికి రూ.10 వేల చొప్పున రైతులకు చెల్లించనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో పంటలకు నష్టం వాటిల్లింది. పత్తి, వరి, మిరప, తదితర పంటలు దెబ్బతిన్నాయి. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 6 మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాకు అత్యధిక నష్టం జరిగింది. ఖమ్మం జిల్లాలోని 21 మండలాల్లో నష్టం వాటిల్లినా అత్యధికంగా ఖమ్మం గ్రామీణం, ముదిగొండ, కూసుమంచి, ఎర్రుపాలెం, మధిర, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పాల్వంచ మండలాల్లో ఎక్కువ నష్టం జరిగింది. మున్నేరు పరీవాహక ప్రాంతం, పాలేరు, ఆకేరు ప్రాంతాల్లో వరద ఉద్ధృతి ఎక్కువగా ఉండటంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కేంద్ర బృందం సభ్యులు, మంత్రులు పరిశీలించారు. వ్యవసాయ విస్తరణాధికారులు నష్టం అంచనా వేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ ఆదేశించింది.

# రతన్ టాటాతో ఖమ్మానికి అనుబంధం



ఖమ్మం : పారిశ్రామిక మేరు నగధీరుడు రతన్ టాటా ఇక లేరు అన్న సమాచారంతో ఖమ్మం జిల్లాలో విషాదం నెలకొంది. ఆయనకు జిల్లాతో అనుబంధం ఉంది. గతంలో ఖమ్మం నగరానికి వచ్చి ఇక్కడి వ్యాపార సముదాయాల్లో కొంత సమయం గడిపారు. వ్యాపారులతో మాట్లాడిన అనుభవాలు ఉన్నాయి. 1983లో నాటి నెల్కో రేడియోను పరిచయం చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన నాటి వ్యాపార భాగస్వామి దివంగత కాళ్ల వెంకటరామారావు ఇంటికి వచ్చారు. అక్కడే బస చేసి వచ్చిన పని పూర్తి చేసుకున్నారు. రతన్ టాటా తమ ఇంటికి వచ్చిన సందర్భాన్ని కమాన్బజార్లోని కాళ్ల కుటుంబ సభ్యులు, ఇక్కడి వ్యాపారులు గుర్తు చేసుకున్నారు. రతన్ టాటాకు శ్రద్ధాంజలి ఘటించారు. విలువలతో కూడిన వ్యాపారం చేసిన ఆయన దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.

### 30 ఏళ్లక్రితం భద్రాచలంలో..

భద్రాచలం, న్యూస్టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రసామి దేవస్థానంతో వ్యాపార దిగ్గజం రతన్టాటాకు గొప్ప అనుబంధం ఉంది. సుమారు 30 ఏళ్ల క్రితం ఆయన చేసిన ప్రతిపాదన కార్యరూపం దాల్చి ఉంటే భక్తులకు సకల సదుపాయాలు అందుబాటులోకి రావటంతో పాటు ఆలయ విస్తరణ మరోస్థాయిలో ఉండేదని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం గురించి తెలుసుకున్న రతన్టాటా సుమారు మూడు దశాబ్దాల క్రితం తన బృందంతో ఇక్కడికి వచ్చారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ రోజుల్లోనే ఆయనకు ఘనస్వాగతం లభించింది. క్షేత్ర విశిష్టతను తెలుసుకొని ఇక్కడ చేయాల్సిన అభివృద్ధి పనులపై దేవాదాయశాఖ అధికారులతో సమావేశమయ్యారు. కీలక అంశాలపై చర్చించారు. రామాలయం సంపూర్ణ అభివృద్ధికి ఎంత ఖర్చవుతుందో నివేదికలను అందిస్తే తామే ఆ పనులు చేసి నిర్మాణాలను అప్పగిస్తామనే ప్రతిపాదనను దేవస్థానం అధికారుల ముందు ఉంచినట్లు సమాచారం. భక్తులకు కల్పించే వసతి భవనాలే కాకుండా ఆలయ విస్తరణపైనా చర్చించినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలను నాటి అధికారులు ఒప్పుకోలేకపోయారు. అప్పటి నిబంధనల ప్రకారం దాతలు ఎంత గొప్పవారైనా విరాళాలిస్తే.. ఆమొత్తంతో దేవస్థానమే వారి పేరిట నిర్మాణాలు చేపట్టేది. ఇదే విషయాన్ని రతన్టాటాకు ఆలయాధికారులు వివరించారు. అందుకే రతన్టాటా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాతైనా వీటిపై రెండువైపులా చర్చలు సాగి ఉంటే రామాలయ అభివృద్ధికి ఆ రోజుల్లోనే ముందడుగు పడేదని భక్తులు గుర్తుచేసుకుంటున్నారు.

### వ్యాపార దిగ్గజానికి నివాళి




రఘునాథపాలెం: ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా ఎంతో మందికి మార్గదర్శకుడని రఘునాథపాలెం మండలం ఈర్లపూడి యూత్ నాయకుడు కుమ్మరి వెంకట కోటయ్య అన్నారు. యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో రతన్టాటా ఫ్లెక్సీని ఏర్పాటు చేసి గురువారం నివాళులర్పించారు. దేశంలో వ్యాపారాలు విస్తరించడంతోపాటు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆయన కృషి చేశారని కొనియాడారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణప్రసాద్, సందీప్, శ్రీనివాస్, పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.